# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 25, మే 2026


# మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును నామకరణం చేయాలి



**ఆసిఫాబాద్, మే 24, ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అధికారికంగా నామకరణం చేయాలని పద్మశాలీ సంఘం నేతలు ఆదివారం జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల ఆంజనేయులు, ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇరుకుల మంగ మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి గతంలో మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అదే విధంగా పట్టణంలో నిర్మాణంలో ఉన్న పద్మశాలీ సంఘ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిందని, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. సమస్యపై స్పందించిన డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమానికి, సమాజానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పేరును మెడికల్ కళాశాలకు పెట్టే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి త్వరితగతిన అమలు జరిగేలా కకృషి చేస్తానని పేర్కొన్నారు. అదే విధంగా సంఘ భవన నిర్మాణానికి అవసరమైన సహకారం అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి శ్రీకాంత్, పలువురు పద్మశాలీ సంఘం నాయకులు ఉన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

– మందమర్రి, మే 24, ప్రభాతవార్త



2లో..



## వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం

# నిల్వ చేయాలి

**✪ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 24, ప్రభాతవార్త**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మీ రైస్ మిల్, బాలాజీ రైస్ మిల్, సుముఖ రైస్ మిల్ గోదాం, కుందారం లోని అన్నపూర్ణ రైస్ మిల్‌లను ఆర్.ఐ. తిరుపతితో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు మిగతా 2లో..


# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**★ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి**

**నస్పూర్, మే 24, ప్రభాతవార్త**

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

2లో..





# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్‌లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు



**భైంసా, మే 24, ప్రభాతవార్త:**

భైంసా పట్టణంలోని భోంస్లే నారాయణరావు పటేల్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలు జరుపుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బంక బాబు, పురంశెట్టి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్ర, యూత్ ప్రెసిడెంట్ షఫీ, ముథోల్ మండల అధ్యక్షులు గంగారెడ్డి, ఓంప్రకాష్, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిని కలిసిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంతం గణేష్



**సారంగాపూర్, మే 24, ప్రభాతవార్త:**

ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కొంతం గణేష్ కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కూడా గణేష్‌ను శాలువాతో సన్మానించి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ షఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### - మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణరావు పటేల్

**భైంసా, మే 24, ప్రభాతవార్త:**

వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఉదయం 10 గంటలకు భైంసా పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భోంస్లే నారాయణరావు పటేల్ తెలిపారు. ఈ మేరకు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటన విడుదల చేశారు. లబ్ధిదారులను సోమవారం ఉదయం క్యాంప్ కార్యాలయానికి తీసుకురావాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.



# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. సి.ఎం.ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

హాజీపూర్ మండల కేంద్రంలోని గాయత్రి రైస్ మిల్ ను జిల్లా పౌర సారఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మండలంలో గల శ్రీరామ రైస్ మిల్, శ్రీరామచంద్ర రైస్‌మిల్, శివ సాయి రైస్‌మిల్, శ్రీ శివరామకృష్ణ రైస్ మిల్‌లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం దండేపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, రామ్ లక్షుఘ్ముణ్ రైస్ మిల్, జయలక్ష్మి రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్‌లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. లక్ష్మీనరసింహ గోదామును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వలకు సంబంధించి అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గుర్తించిన గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**మందమర్రి, మే 24, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్‌లో ఆదివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం.. దీపక్‌నగర్‌కు చెందిన తంగెళ్లపల్లి లక్ష్మి (70) భర్త మరణించడంతో ఒంటరిగా నివసిస్తోంది. ఆదివారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో ఆమె కాలకృత్యాల కోసం బయటకు వెళ్లగా, ఇంట్లో అకస్మాత్తుగా షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి. తిరిగి ఇంటికి చేరుకున్న బాధితురాలు మంటలను గమనించి ఆందోళనకు గురైంది. స్థానికులు వెంటనే స్పందించి నీటితో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనంతరం సమాచారం అందుకున్న బెల్లంపల్లి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న టీవీ, కలప బీరువా, బంగారు ఆభరణాలు, నగదు, గృహోపకరణాలు, దుస్తులు తదితర సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. బాధితురాలు లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. ఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తూ బాధితురాలికి ప్రభుత్వం, దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# వ్యక్తిపై దాడి ఘటనలో నిందితుడికి 14 రోజుల రిమాండ్

**వేమనపల్లి, మే 24, ప్రభాతవార్త**

వేమనపల్లిలో వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో నిందితుడికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసుల వివరాల ప్రకారం.. గత నెలలో వేమనపల్లిలోని హనుమంతుని దేవాలయంలో డోకె వెంకటి అనే వ్యక్తిపై ఎల్లెల శ్రీనివాసు కట్టెతో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయపడిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా నిందితుడు ఎల్లెల శ్రీనివాసును పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

# నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి



## రాష్ట్ర స్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన తేలిగ కవిత

### - జిల్లా అధికారుల చేతుల మీదుగా సన్మానం పొందిన క్రీడాకారిణి

**వేమనపల్లి, మే 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమనపల్లి మండలానికి చెందిన తేలిగ కవిత ఇటీవల హన్మకొండలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ అందుకుంది. కవిత సాధించిన విజయాన్ని గుర్తిస్తూ అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో పాటు జిల్లా అధికారులు, క్రీడా సంఘం, ఒలింపిక్ సంఘం ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతం అయిన వేమనపల్లి మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన కవితపై మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, మే 24, ప్రభాతవార్త**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం రోజున లక్షెట్టిపేట మండలంలో గల శ్రీరామ రైస్ మిల్, శ్రీరామచంద్ర రైస్ మిల్, శివ సాయి రైస్ మిల్, శ్రీ శివరామకృష్ణ రైస్ మిల్‌లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండల తహసీల్దార్ దిలీప్ కుమార్‌లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. లక్ష్మీనరసింహా గోదామును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వలకు సంబంధించి అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గుర్తించిన గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బావిలోకి దూకి వ్యక్తి ఆత్మహత్య

**లక్షెట్టిపేట, మే 24, ప్రభాతవార్త**



లక్షెట్టిపేట మండలం చందారం గ్రామానికి చెందిన కోడి నరేష్ అనే 33 సంవత్సరాల యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నాడు. గత రెండు నెలల నుంచి భార్య భర్తల మధ్య కలహాలు రావడంతో మృతుడు తన తల్లి దగ్గర ఉండగా మృతుని భార్య తన కుమారుని తీసుకొని లక్షెట్టిపేటలో ఉంటుంది. మృతుని భార్య కాపురానికి రాకపోవడంతో మద్యానికి అలవాటు పడ్డాడు. తరచూ మద్యం తాగి వచ్చి తల్లితో తన భార్య కాపురానికి రావడం లేదని, వాళ్ళు పోవడంతో నాకు బతకాలని లేదంటూ బాధపడితే తల్లి ఓదార్చేది. శనివారం రోజు సాయంత్రం మద్యం తాగి వచ్చి బాధపడుతూ ఇంటికి కొద్ది దూరంలో ఉన్న బావి వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మృతుని తల్లి కోడి బుచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు.

## లారీపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి డ్రైవర్ మృతి

**నస్పూర్, మే 24, ప్రభాతవార్త**



నస్పూర్ ప్రభుత్వ గోదాముల వద్ద లారీ లోడుపై నిద్రిస్తున్న ఓ డ్రైవర్ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. సిసిసి నస్పూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన ఇంద్రవర్ శంకర్ (38) మక్కల లోడుతో నస్పూర్ గోదాములకు వచ్చి, శనివారం రాత్రి తన కొడుకు రోషన్‌తో కలిసి లారీపైనే నిద్రపోయాడు. ఆదివారం తెల్లవారుజామున నిద్రలో ప్రమాదవశాత్తు లారీపై నుండి కిందపడటంతో శంకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య రీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ వెల్లడించారు.

## ఆటోను ఢీకొట్టిన డీసీఎం

### - వృద్ధురాలు మృతి

**సారంగాపూర్, మే 24, ప్రభాతవార్త:**



మండలంలోని అడెల్లి రహదారిపై డీసీఎం వాహనం ఢీకొని ఎల్లపెల్లికి చెందిన ముచ్చింద్ల భీమవ్వ(60) మృతి చెందింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లెపెల్లి గ్రామానికి చెందిన ముచ్చింద్ల భీమవ్వ ఆదివారం సారంగాపూర్ మండలంలోని అడెల్లి దేవాలయానికి తన బంధువుల ఆటోలో వచ్చింది. సాయంత్రం తిరిగి ఆటోలో బంధువులతో కలిసి ఇంటికి వెళ్తుండగా, వెనుక నుండి వచ్చిన ఆదిలాబాద్‌కు చెందిన డీసీఎం వాహనం ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భీమవ్వ ఆటోలో నుండి కిందపడగా, ఆమె తలపై నుండి డీసీఎం దూసుకెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కూతురు ముచ్చింద్ల సునీత పండుగ చేయడంతో బంధువులతో కలిసి భీమవ్వ ఈ దేవాలయానికి వచ్చింది. ప్రమాదంపై కూతురు సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**భైంసా, మే 24, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే ఊపిరిగా ప్రజాసేవలో కొనసాగుతున్న టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు కేక్ తినిపించి, మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకుడని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని చెప్పారు. ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరిన్ని ఉన్నత పదవులు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో జిల్లా సభ్యులకు స్థానం

**ఆసిఫాబాద్, మే 24, ప్రభాతవార్త :**



అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తుమోజు సురేష్ చారి, చిలుకూరి రాధాకృష్ణ చారి, శ్రీరామోజు భాస్కర్ చారిలను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. వారు మరింతగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని భావిస్తూ ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు అభినందనలు తెలిపారు.